ఆశ కార్యకర్తలపై ఉక్కుపాదం

కోనరావుపేట : పోలీస్‌స్టేషన్‌లో ఆశ కార్యర్తలు

రుద్రంగిలో..

ముస్తాబాద్ : పోలీస్‌స్టేషన్‌లో ఆశ కార్యర్తలు

- ఆరోగ్య శాఖ కమిషనరేట్ ముట్టడికి వెళ్లకుండా కట్టడి
- జిల్లా వ్యాప్తంగా అరెస్టులు

తమ డిమాండ్ల సాధన కోసం సోమవారం చలో ఆరోగ్య శాఖ కమిషనరేట్ ముట్టడికి వెళ్తున్న ఆశ కార్యకర్తలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ ముందస్తుగా అరెస్ట్ చేసి, ఠాణాలకు తరలించారు.

వేములవాడ : పోలీస్‌స్టేషన్ ఎదుట ఆశ కార్యకర్తలను కలిసి సంఘీభావం తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

కోనరావుపేట/వేములవాడ, మార్చి 24: ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా? అని బీఆర్‌ఎస్ నాయకులు ప్రశ్నించారు. ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలో భాగంగా వేతనాలు పెంచి అమలు చేయాలని చలో ఆరోగ్య శాఖ కమిషనరేట్ ముట్టడికి ఆశ కార్యకర్తలు పిలుపునివ్వగా, పోలీసులు సోమవారం ముందస్తు అరెస్టు చేశారు. వారికి సంఘీభావం తెలిపిన అనంతరం మాట్లాడుతూ, మహిళలు అని కూడా చూడకుండా ఉదయమే పట్టుకొచ్చి స్టేషన్‌లో పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీ నెరవేర్చే దాకా ఆశ కార్యకర్తలు పోరాటానికి బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు రామతీర్థపు రాజు, మారం కుమార్, నిమ్మశెట్టి విజయ్, జోగిని శంకర్, గోలి మహేశ్, సిరిగిరి రామచందర్, నరాల శేఖర్, కుమ్మరి శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కడారి రాములు, సీఐటీయూ నాయకులు గుర్రం అశోక్, ఆశ కార్యర్తలు లత, లావణ్య, జయశీల, స్వర్ణ, వాణి, రేఖ తదితరులు ఉన్నారు. అలాగే కోనరావుపేట మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఆశ కార్యర్తలను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.

బోయినపల్లి (వేములవాడ) మార్చి 24: పోలీస్‌స్టేషన్ ఎదుట ఆశ కార్యకర్తలు ప్రభుత్వం తీరుపై నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ కన్వీనర్ గురజాల శ్రీధర్ వారికి సంఘీభావం తెలిపారు. అరెస్టులను ఖండించారు. ఆశ కార్యర్తలు చంద్రకళ, లత, లక్ష్మి, సుజాత, మల్లమ్మ, నీరజ ఉన్నారు.

గంభీరావుపేట, మార్చి 24 : మండలంలోని ఆశ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి, పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మరికొంత మంది ఆశ కార్యకర్తలు తుఫ్రాన్ వద్దకు చేరుకోగా, అక్కడ పోలీసులు వారిని అడ్డుకుని అరెస్టు చేశారు.

ఎల్లారెడ్డిపేట, మార్చి 24: తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయడంతో పాటు ఫిక్స్‌డ్ వేతనం, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని ఆశ కార్యర్తలు డిమాండ్ చేశారు. ఆశ క్యార్తలు రామిండ్ల లత, స్రవంతి, రజిత, లక్ష్మి, జ్యోతి, సరిత, వసంత, లావణ్య తదితరులు ఉన్నారు.

వీర్నపల్లి, మార్చి24: సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మల్లారపు అరుణ్‌కుమార్ మాట్లాడుతూ, అరెస్టులతో ఉద్యమాన్ని అపలేరన్నారు. ఆశ కార్యకర్తలు అనిత, స్వపర్ణ, మంజుల, చంద్రకళ, సువర్ణ, సుజాత, ఉన్నారు.

ఇల్లంతకుంట, మార్చి 24 : ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ ఆశ కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేసి, పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షురాలు శాంత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్తాబాద్, మార్చి 24: మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఆశ కార్యకర్తలను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. ఆశ కార్యకర్తలు మంజుల, కరుణ, మాధవి, లక్ష్మి, సరళ, వాణి, జ్యోతి, జమున ఉన్నారు.

రుద్రంగి, మార్చి 24: మండల కేంద్రంలో ఆశ వర్కర్లను పోలీసులు ముందసు అరెస్టు చేశారు. తమ సమస్యలను తెలిపేందుకు వెళ్తున్న తమను అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు ఉన్నారు.

చందుర్తి,మార్చి24: ఆశ కార్యకర్తల సంఘం అధ్యక్షురాలు సిర్రం గాయత్రి మాట్లాడుతూ, ఆశ కార్యకర్తలకు శ్రమకు తగ్గ వేతనాన్ని అందించాలని డిమాండ్ చేశారు.

అక్రమ కేసులకు భయపడేది లేదు

సోషల్ మీడియా వారియర్ పావని గౌడ్

మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ సోషల్ మీడియా వారియర్ పావని గౌడ్

వేములవాడ, మార్చి 24 : రైతులకు సాగు నీరు ఇవ్వాలని మాట్లాడినందుకు కాంగ్రెస్ నాయకులు వేములవాడ పోలీస్ స్టేషన్‌లో అక్రమ కేసులు పెట్టారని, వాటికి భయపడేది లేదని బీఆర్‌ఎస్ సోషల్ మీడియా వారియర్ పావని గౌడ్ అన్నారు. సోమవారం వేములవాడ పోలీస్‌స్టేషన్‌కు ఆమె లీగల్ టీంతో హాజరయ్యారు. అనంతరం మాట్లా డుతూ, మల్కాపేట రిజర్వాయర్ నుంచి ఎల్లారెడ్డిపేట మండలం భీముడి తండాకు ఒక్కరోజు మాత్రమే నీళ్లు వదిలి దానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేశారని, మరుసటి రోజు నీళ్లు రాలేదని పంటలు ఎండిపోతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టారని ఆమె తెలిపారు. రైతుల పక్షాన సాగునీటికి నీళ్లు అడిగితే ఇవ్వాల్సింది పోయి తనపై కేసులు పెట్టారన్నారు. ఇలాంటి కేసులకు భయపడేది లేదని ప్రతి రోజూ తెలంగాణ రైతుల పక్షాన వారి గొంతుకై ప్రశ్నిస్తానని ఆమె తెలిపారు. పార్టీ లీగల్ టీం అడ్వకేట్లు లలితారెడ్డి జూకంటి అమృత రావుతో కలిసి పోలీస్‌స్టేషన్‌లో నోటీస్ అందుకున్నానని తెలిపారు. ఆమె వెంట బీఆర్‌ఎస్ నాయకులు నిమ్మశెట్టి విజయ్, కందుల క్రాంతి కుమార్, గోస్కుల రవి, మారం కుమార్, శంకర్, నరేశ్, అంజి, పోతు అనిల్ కుమార్, ఉమర్, గోపు మధు, పర్వేజ్, రాకేశ్, సుంకపాక రాజు ఉన్నారు.

రుణమాఫీపై మాట తప్పిన ప్రభుత్వం

బోయినపల్లి బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య

బోయినపల్లి (కరీంనగర్ విద్యానగర్) మార్చి 24 : రూ.2 లక్షల రుణమాఫీ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం పూటకో మాట, గడియకో లెక్క చందంగా మార్చుతున్నదని, చివరికి చేతులెత్తేసిందని బీఆర్‌ఎస్ బోయినపల్లి మండలాధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య మండిపడ్డారు. ఈ మేరకు ఆయన సోమవారం బోయినపల్లిలో ఒక ప్రకటన విడుదల చేశారు. రుణమాఫీ మార్గదర్శకాల్లో రూ.2 లక్షలకు మించిన రుణం ఉన్న రైతులు పైబడి ఉన్న మొత్తాన్ని బ్యాంకుకు చెల్లించాలని, ఆ తరువాత అర్హత గల మొత్తాన్ని రైతు కుటుంబీల రుణ ఖాతాలకు బదిలీ చేస్తామని ప్రభుత్వం జూలై 15న ప్రకటన చేసిందని తెలిపారు. రూ.2 లక్షలకు పైగా రుణం ఉన్న రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మళ్లీ సెప్టెంబర్ 15న గాంధీ భవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. సెప్టెంబర్ 24న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఖమ్మంలో మాట్లాడుతూ రూ.2 లక్షల రుణమాఫీ పూర్తయ్యాక ఆపై రుణాలకు షెడ్యూల్ ప్రకటిస్తామని రూ.2.5 లక్షలకు ఎప్పుడు చెల్లించాలి, రూ.3 లక్షల పైబడినవి ఎప్పుడు చెల్లించాలో తేదీలు ప్రకటిస్తామని, ఆ తరువాత రైతుల ఖాతాల్లో రూ.2 లక్షలు జమ చేస్తామని ప్రకటించారని తెలిపారు. ఇప్పుడేమో రూ.2 లక్షల వరకు ఉన్న రుణాలను మాఫీ చేయాలనేదే ప్రభుత్వ నిర్ణయమని, రూ.2 లక్షలకు పైగా రుణమాఫీ నిర్ణయమే లేదని అసెంబ్లీ వేదికగా మంత్రి తుమ్మల ప్రకటన చేయడం ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులకు విలువ లేకుండా పోతుందని తేటతెల్లమైందన్నారు. తమ రుణాలు ఎప్పుడు మాఫీ అవుతాయోనని ఎదురు చూస్తున్న రైతులకు ప్రభుత్వం మొండి చేయి చూపిందన్నారు.

తహసీల్దార్‌ను కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు

వేములవాడ రూరల్, మార్చి 24: వేములవాడ మండల తహసీల్దార్‌గా బాధ్యతలు తీసుకున్న విజయప్రకాశ్‌రావును చీర్లవంచ మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా విజయ్‌ప్రకాశ్‌రావును కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330667-All

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

గుడుంబా స్థావరాలపై దాడులు

ఎల్లారెడ్డిపేట, మార్చి 24 : మండలంలోని పలు గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు చేసినట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం సీఐ అందించిన వివరాల ప్రకారం.. డీటీఎఫ్, కరీంనగర్ ఏసీ ఎన్ ఫోర్స్‌మెంట్ సిబ్బంది కలిసి కిష్టానాయక్ తండా, రాజన్నపేట, గుండారంలోని స్థావరాలపై దాడులు చేశారు. 3 వందల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 11 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు కారణమైన ముగ్గురిపై కేసు నమోదు చేసి, తహసీల్దారు ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. డీటీఎఫ్ ఎస్ఐ శైలజ, ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ ఎంఏ మాజీద్, సిబ్బంది మల్లేశ్, రాజు, కిశోర్, యోగివర్మ, సుమన్, రాకేశ్, లలిత ఉన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

గంభీరావుపేట, మార్చి 24 : మండలంలోని కొత్తపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను సోమవారం సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు. వినియోగదారులకు లోఓల్టేజీ సమస్యలు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించడానికి రూ. 5 లక్షలతో 100 కేవీ అదనపు నూతన ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక నేతలు నర్సింహులు, భాస్కర్, రాజు, గణేశ్, రైతులు ఉన్నారు.

ఒకరికి జైలు

ముస్తాబాద్, మార్చి 24 : దొంగతనం కేసులో నిందుతుడికి ఆరు నెలలు జైలు శిక్షతో పాటు రూ. 100 జరిమానా విధిస్తూ సిరిసిల్ల మొదటి ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ సోమవారం తీర్పు వెల్లడించినట్లు ఎస్ఐ గణేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని మద్దికుంట శివారులోని మెట్టు శ్రీ రాజా రాజేశ్వర ఆలయంలో గతేడాది నవంబర్ 11 హుండీ దొంగతనం జరిగిన సంఘటనలో దుబ్బాక మండలం శిలాజీనగర్‌కు చెందిన పిట్టల (కలియ) అంజయ్యను అరెస్ట్ చేసి, రిమాండ్ తరలించారు. కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్

కలెక్టరేట్, మార్చి 24 : కార్మికుల సమస్యలు పరిష్కరించేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్ డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట కార్మికులతో కలిసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం రమేశ్, జిల్లా అధ్యక్షుడు కోడం రమణ మాట్లాడుతూ, కష్టపడి పని చేసి బట్టలునేసే పవర్లూమ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, అధికారులు సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పవర్లూమ్ కార్మికులకు రావాల్సిన 10 శాతం యారన్ సబ్సిడీ డబ్బులు అందించడంలో అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. కలెక్టర్ వారం రోజుల్లోపు కార్మికులకు రావాల్సిన సబ్సిడీ ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు నక్క దేవదాస్ , గుండు రమేశ్, కూచన శంకర్, బెజుగం సురేశ్, సబ్బని చంద్రకాంత్, శంకర్, శ్రీకాంత్, చంద్రశేఖర్, రమేశ్, నరేశ్, లక్ష్మీనారాయణ, పోచమల్లు, సుదర్శన్, రవి, రాజు, శ్రీనివాస్, మల్లేశం, నర్సయ్య, శ్రీధర్, వేణు, శేఖర్, సతీష్ పవర్‌లూం కార్మికులు పాల్గొన్నారు.

డిగ్రీ, పీజీ సెమిస్టర్ పరీక్షలను బహిష్కరిస్తాం

వేములవాడ, మార్చి 24 : శాతావాహన యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ, పీజీ కళాశాలల సెమిస్టర్‌ను బహిష్కరిస్తామని సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు తెలిపారు. సోమవారం శాతవాహన యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ శాతవాహన యూనివర్సిటీలో ఉన్న ప్రైవేట్ కళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను పరీక్షల నియంత్రణ అధికారికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుప్మా అధ్యక్షుడు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ హామీ ఇచ్చి ఇప్పటి వరకు నెరవేర్చలేదన్నారు. రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు రెండు, నాలుగు, ఆరవ సెమిస్టర్ తేదీలను ప్రకటించొద్దని కోరామన్నారు. సుప్మా అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీపాద నరేశ్, రాజన్న జిల్లా ఉపాధ్యక్షుడు జితేందర్ రావు, విద్యాసంస్థల కరస్పాండెంట్లు ఉన్నారు.

27న తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

బోయినపల్లి, (వేములవాడ) మార్చి 24 : మహిళలకు ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కోరుతూ ఈ నెల 27న మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని మహిళా బీడీ కార్మికుల సంఘాల నాయకుల తరపున సీపీఎం కన్వీనర్ గురజాల శ్రీధర్ కోరారు. సోమవారం బోయినపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. మండల బీడీ మహిళా కార్మికుల సంఘం నాయకులు సాంబ గంగా, జమున, అనిత, లావణ్య, రాధ, బొజ్జ రేఖ, నిర్మల, పవిత్ర, లలిత, ఆకుల రజిత తదితరులు ఉన్నారు.

ఉత్తమ డేటా ప్రొవైడర్‌గా ఆశ కార్యకర్త బాలలక్ష్మి ఎంపిక

సిరిసిల్ల రూరల్, మార్చి 24: తంగళ్లపల్లి మండలం చీర్లవంచ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో క్షయ వ్యాధి నివారణలో అంకుసాపూర్‌కు చెందిన ఆశ కార్యకర్త బాలలక్ష్మి ఉత్తమ డేటా ప్రొవైడర్‌గా ఎంపికయ్యారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం చీర్ల వంచ మెడికల్ ఆఫీసర్ శరణ్య, వైద్య సిబ్బంది అభినందనించారు.

జిల్లా జడ్జిని కలిసిన ఎస్పీ


జడ్జికి పూల మొక్క అందిస్తున్న ఎస్పీ

గాంధీ చౌక్, మార్చి 24: రాజన్న సిరిసిల్ల జడ్జి ప్రేమలతను కోర్టులో సోమవారం జిల్లా ఎస్పీ మహేశ్ బీ గితె మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. న్యాయ శాఖ, పోలీస్ శాఖలు సమన్వయంతో పని చేసి, బాధితులకు సత్వర న్యాయం అందించడంపై వారు చర్చించారు.

నీటి సంరక్షణపై చిత్రలేఖనం పోటీలు

చందుర్తి, మార్చి 24 : మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నీటి సంరక్షణపై సోమవారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేముల సుజాత మాట్లాడుతూ, నీరే జీవకోటికి ప్రాణాధారమన్నారు. నీటిని పొదుపుగా వాడాలే తప్ప నీటిని వృథా చేయకూడదన్నారు. అనంతరం విద్యార్థుల చేత నీటి ప్రతిజ్ఞ చేయించారు.

సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- 137 దరఖాస్తుల స్వీకరణ

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్

కలెక్టరేట్, మార్చి 24: ప్రజావాణిలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్‌తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత సమయానికి పరిష్కరించాలన్నారు. కాగా, ప్రజావాణికి మొత్తం 137 దరఖాస్తులు వచ్చాయి. అందులో రెవెన్యూ శాఖకు 46, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కు 5, ఉపాధి కల్పన శాఖకు 6, సిరిసిల్ల మున్సిపల్‌కు 11, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఎస్పీ ఆఫీస్‌కు నాలుగు చొప్పున, విద్యాశాఖకు5, ఎంపీడీవో గంభీరావు పేటకు 7, ఎంపీడీవో కోనరావుపేటకు 5, ఎంపీడీవో ఎల్లారెడ్డిపేటకు 1, ఎంపీడీవో తంగ ళ్లపల్లికి 2, ఎంపీడీవో ముస్తాబాద్ కు 3, ఎంపీడీఓ వేములవాడ రూరల్ కు 1, జిల్లా వైద్యాధికారికి 1, ఎస్సీ కార్పొరేషన్ కు 2, నీటి పారుదల శాఖకు 1, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం 7, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు 4, జిల్లా పౌర సరఫరాల అధికారి 2, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ కు 8, వ్యవసాయ అధికారికి 2, తదితరులు దరఖాస్తులు చేసుకున్నారు. అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఆర్డీవో శేషాద్రి పాల్గొన్నారు.

టీబీ నియంత్రణలో అందరూ భాగస్వాములవ్వాలి

సిరిసిల్ల టౌన్, మార్చి 24 : క్షయ(టీబీ) నియంత్రణలో అందరూ భాగస్వాములవ్వాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో నిర్వహించిన ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై, ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో రజిత, లక్ష్మీనారాయణ, వైద్యులు తదితరులున్నారు.

కోనరావుపేట, మార్చి 24: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని వైద్యాధికారి సురేశ్‌కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉత్తమ సేవలు అందించినందుకు మండల వైద్యాధికారి వేణుమాధవ్‌కు జిల్లా కలెక్టర్ ప్రశంస పత్రం అందజేశారు. ఇక్కడ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

చందుర్తి, మార్చి 24: ఇటీవల కురిసిన వడగండ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిలుక పెంటయ్య కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 25 వేలు నష్టపరిహారం ఇవ్వాలని కలెక్టరేట్‌లో ప్రజావాణిలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ చిలుక అంజిబాబు, రైతు సంక్షేమ సంఘం నాయకులు తిరుపతిరెడ్డి, హనుమండ్లు, బాపూరావు, రాజు, రాజేశం, రవీందర్ రెడ్డి, రామస్వామి ఉన్నారు.

చోరీ కేసులో ఒకరికి మూడేళ్ల జైలు

గాంధీ చౌక్, మార్చి 24 : చోరీ కేసులో ఒకరికి మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 20 వేల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. సిరిసిల్ల మండలం పెద్దూరుకు చెందిన మేకల లింగయ్య తన ఇంట్లో చోరీ జరిగిందని, 2017 జనవరి 21న సిరిసిల్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని, చోరీకి పాల్పడిన ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్‌కు చెందిన గొట్టె అంజయ్యను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. విచారణ అనంతరం పోలీసులు కోర్టులో చార్జీ షీట్ దాఖలు చేశారు. కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ సందీప్ కేసును వాదించగా, మానిటరింగ్ ఎస్ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కానిస్టేబుల్ నరేశ్ సాక్ష్యులను ప్రవేశ పెట్టారు. కేసు పూర్వ పరాలను పరిశీలించిన మెజిస్ట్రేట్ నిందితుడికి శిక్ష విధించారు.

ఐడీఏ నూతన కార్యవర్గం

సిరిసిల్ల టౌన్, మార్చి 24: ఇండియన్ డెంటల్ అసోసియేషన్(ఐడీఏ) జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ పీ రాజు ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ భవనంలో నిర్వహించిన సంస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ అధ్యక్షుడు డాక్టర్ పీ రాజు, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఎస్ సతీశ్ కుమార్, కోశాధికారిగా డాక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఐడీఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డీఎన్ స్వామి మాట్లాడుతూ, వృత్తిపరమైన అభివృద్ధిని పెంపొందించడంతో పాటు నోటి ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఐడీఏ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చలపతిరావు, కోశాధికారి నవీన్, వైద్యులు శివరామకృష్ణ, పూర్ణచందర్, గోపికృష్ణ, కే రాజేందర్, సీహెచ్ సంతోష్, ఎం రాజేందర్, నరేశ్, ఓం బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి తెలుగు సాహిత్య జాతీయ సదస్సు

వేములవాడ రూరల్, మార్చి 24: మండలంలోని అగ్రహారం డిగ్రీ కళాశాలలో నేటి నుంచి తెలుగు సాహిత్య సదస్సు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో కవులు, కళాకారులు హాజరై జాతీయ సదస్సును విజయవంతం చేయాలన్నారు.

రాజన్న ఆలయానికి వీల్ చైర్లు అందజేత

వేములవాడ, మార్చి 24: వేములవాడ రాజన్న ఆలయానికి వచ్చే దివ్యాంగుల భక్తుల సౌకర్యార్థం వీల్ చైర్లను సోమవారం లయన్స్ క్లబ్ సభ్యులు ఈవో వినోద్ రెడ్డికి అందజేశారు. వీల్ చైర్లను అందజేసిన సభ్యులను ఆయన అభినందించారు. గవర్నర్లు ఎన్‌వీ రావు, రాములు, పట్టణ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, కుమార్, శ్రీధర్ ఉన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ మహేశ్ బీ.గితె

సమస్యల పరిష్కారానికే ‘గ్రీవెన్స్ డే’

రాజన్న సిరిసిల్ల, మార్చి 24 (నమస్తే తెలంగాణ) : ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే ‘గ్రీవెన్స్ డే’ నిర్వహిస్తున్నట్లు ఎస్పీ మహేశ్ బీ. గితె సూచించారు. కాగా, సోమవారం 13 ఫిర్యాదులు రాగా, ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలోని అధికారులకు ఫోన్ చేసి, బాధితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు స్వీకరించిన అనంతరం క్షేత్ర స్థాయిలో పరిశీలించి, న్యాయం జరిగేలా చూడాలన్నారు. ప్రజలు నేరుగా గ్రీవెన్స్‌డే ద్వారా తమ సమస్యలు దృష్టికి తీసుకురావాలని కోరారు. చట్టపరంగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

కారుణ్య నియామక పత్రాల అందజేత

కలెక్టరేట్, మార్చి 24: ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా 8 మందికి కారుణ్య నియామక పత్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పంపిణీ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా ప్రజా పరిషత్ పరిధిలోని ఉద్యోగుల కుటుంబ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. కర్ర సాత్విక, తాటికొండా శ్రీజ, అనగందుల వెంకటేశ్, ఆరుట్ల మధునాల స్నేహ, ఎస్ వెన్నెల, తీగల మంజులత, మల్లారపు సహజ, వోలాద్రి రక్షితకు నియామకపత్రాలను అందజేసి, అభినందించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపాలని సూచించారు. వారి విద్యార్హతలు, వృత్తి నైపుణ్యం ఆధారంగా నియామకాలు చేశారు. జిల్లా పరిషత్ సీఈవో వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలు వినియోగించుకోవాలి

ఎల్లారెడ్డిపేట, మార్చి 24 : పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి రవీందర్‌రెడ్డి రైతులకు సూచించారు. సోమవారం పదిరలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ప్రారంభించారు. ఏఎంసీ చైర్మన్ సాబెరా భేగం, పశువైద్యాధికారి రాహుల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మటి నర్సయ్య ఉన్నారు.

వడదెబ్బ, ఎండ తీవ్రతపై కళా ప్రదర్శన

రుద్రంగి, మార్చి 24 : మండలకేంద్రంలో కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతి సారథి పొత్తూరి రాజు కళా బృందం సభ్యులు సోమవారం వడదెబ్బ, ఎండ తీవ్రత, పరిసరాల శుభ్రత, ప్రభుత్వ పథకాలపై కళా ప్రదర్శన చేశారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాందాస్, తెలంగాణ సాంస్కృతి సారథి వేములవాడ ఇంచార్జు పొత్తూరి రాజు, కళాకారులు దేవయ్య, సంజీవ్, యూనీస్, లావణ్య, కిన్నర, శ్రీలత, శిరీష పాల్గొన్నారు.

యూఎస్ ఎంఎల్ ఈలో పోతుగల్ విద్యార్థి ప్రతిభ

తన్నీరు శ్రీజని

ముస్తాబాద్, మార్చి 24 : పోతుగల్ గ్రామానికి చెందిన విద్యార్థి తన్నీరు శ్రీజని అమెరికా నిర్వహించే అత్యంత ప్రతిష్టాత్మకమైన యూఎస్ఎంఎల్ఈ (యునైటడ్ స్టేట్స్ మెడికల్ లైసెన్సింగ్ ఎగ్జామినేషన్)లో అర్హత సాధించి ప్రతిభ చాటారు. పోతుగల్‌కు చెందిన తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి మాజీ చైర్మన్, న్యాయవాది తన్నీరు శ్రీరంగారావు, వాణిశ్రీ దంపతుల కుమార్తె అయిన శ్రీజని అమెరికాలో రెండు విడుతలుగా జరిగే సంబంధిత పరీక్షలో ఉత్తీర్ణత సాధించి న్యూయార్క్‌లో పేరు గాంచిన బ్రూక్లిన్ హాస్పటిల్‌లో ఇంటర్నల్ మెడిసిన్‌లో మూడేళ్లు రెసిడెన్సీ చేయడానికి సీటు సంపాదించింది. మూడేళ్ల తర్వాత పొందే ఆ దేశ పీజీ పట్టాతో ప్రపంచంలోని ఏ దేశంలోనైనా ఆమె వైద్యసేవలు అందించే అవకాశం ఉంటుందని ఆమె తండ్రి శ్రీరంగారావు తెలిపారు. కాగా, హైదరాబాద్‌లోనే ప్రాథమిక విద్యాభ్యాసం నుంచి చదివిన శ్రీజని, మెడిసిన్‌లో మంచి ర్యాంకు సాధించి ఫ్రీ సీటుతో భాస్కర వైద్య కళాశాలలో మెడిసిన్ చదివారు. ఈ ఘనత సాధించి తమ ఊరికి మంచి పేరు తీసురావడంతో శ్రీజనిని కుటుంబసభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

ధర్మారం జడ్పీహెచ్‌ఎస్ తనిఖీ

కోనరావుపేట, మార్చి 24: మండలంలోని ధర్మారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పది పరీక్షలను జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలలో తొమ్మిదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకొని విద్యను అభ్యసించాలన్నారు. ఉపాధ్యాయులు అందుకు అనుగుణంగా విద్యను బోధిస్తూ వారి అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. ఎంఈవో మురళీనాయక్ తదితరులు ఉన్నారు.